

ఎల్లంపేటలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న డీఎస్ రవిచంద్ర

## బంగారు తెలంగాణ సాధనలో
# యువత పాత్ర కీలకం

**బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర**

మరిపెడ, నవంబర్ 5 : ఉమ్మడి రాష్ట్రంలో నెలకొన్న దుస్థితి.. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఏర్పడిన స్వరాష్ట్ర ప్రగతిని గ్రామాల్లోని యువత పరిశీలన చేయాలని బీఆర్ఎస్ యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లంపేటలో నర్సింహుల పేట మండలం నర్సింహపురం, బంజార గ్రామాలకు చెందిన యువకులు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నలభై ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనునిత్యం ప్రజల మధ్య ఉండి డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండా, పల్లెలకు తారురోడ్డు, మౌళిక సదుపాయల కల్పన చేసిన ఘతన రెడ్యాకే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో సాగు, తాగునీళ్ల కష్టాలు తీరినట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగిన ప్రగతిని పరిశీలన చేసి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నాడు వచ్చి టూరిజం నాయకులు మనకు అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలం అందిందన్నారు. అవినీతి, పైరవీలకు తావులేని పాలనకు యువత అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

**ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు**

నర్సింహులపేట, నవంబర్ 5: నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో జరిగిన అభివృద్ధిని చూసి డీఎస్ రెడ్యానాయక్‌కు ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చెరువులు, కుంటలకు సాగునీరు తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం తొమ్మిదిన్నర ఏళ్లలోనే చేసి చూపించారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, బియ్యాల సోమేశ్వర్‌రావు, మధురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, వెంకన్న, రమేశ్‌రెడ్డి, సత్తయ్య విష్ణువర్ధన్‌రెడ్డి, సురేశ్, చంద్రారెడ్డి, శ్రీశైలం, గౌస్, మధు పాల్గొన్నారు.



నర్సింహులపేట : కౌసల్యదేవిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

**బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు లబ్ధి..**

దంతాలపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు లబ్ధి చేకూరుతున్నదని జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేపోణి, గున్నెపల్లి, కుమ్మరికుంట్ల, వేములపల్లి, దంతాలపల్లి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల్లో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారావు వేణు, జిల్లా నాయకులు నూకల గౌతమ్‌రెడ్డి, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దంతాలపల్లి : అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్న నాయకులు



నాడు పడమటిగూడెం నుంచి చారితండా వరకు బురుదమయంగా ఉన్న డొంకదారి

# నాడు డొంక దారి.. నేడు తారు రోడ్డు

నర్సింహులపేట, నవంబర్ 5: సమైక్య పాలనలో నడిచేందుకు వీలు లేక తీవ్ర ఇబ్బందులు పడిన తండా ప్రజలు, రైతులకు నేడు తారు రోడు ఏర్పాటు వేస్తుండడంతో సంతోషంగా ఉన్నారు. గ్రామ పంచాయతీకి రావాలంటే చుట్టూ జాతీయ రహదారి నుంచి ఐదు కిలోమీటర్ల దూరం నుంచి రావాల్సిన పరిస్థితి ఉండే. పడమటిగూడెం గ్రామానికి చెందిన రైతులు గతంలో వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే బురద రోడ్డులో డొంకదారిలో వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారు. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వారి సమస్యలు తెలుసుకొని రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారు. రూ.1.20 కోట్ల నిధులు తీసుకొచ్చి 1200 మీటర్ల తారురోడ్డు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లో పనులు ప్రారంభించగా తారు రోడ్డు పనులు పూర్తి కావస్తున్నాయి. దీంతో చారితండా ప్రజలతో పాటు పడమటిగూడెం రైతులు సుమారు 70 కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. ఫలితంగా వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ప్రస్తుతం కొనసాగుతున్న తారు రోడ్డు నిర్మాణం పనులు

# తెలంగాణకు వరంగల్ ఆధ్యాత్మిక రాజధాని



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వేద బ్రాహ్మణులు

హనుమకొండ, నవంబర్ 5: తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ జిల్లా ఆధ్యాత్మిక రాజధాని అని శృంగేరి శారదపీఠం ఆస్థాన పండితుడు, ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోషకుమార్‌శాస్త్రి అన్నారు. హనుమకొండ శ్రీదేవి ఏషియన్‌మాల్ పక్కనున్న కీర్తి శేషులు వెలపర్తి సుదర్శన్‌రావు ప్రాంగణంలో ఆదివారం బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంతోషకుమార్‌శాస్త్రి, విశిష్ట అతిథిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, అతిథులుగా లలితాగాయిత్రి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనవోలు వెంకట సత్యమోహన్, స్కాలర్‌షిప్ కమిటీ చైర్మన్ డాక్టర్ అయితరాజు వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి లకినపల్లి శ్యామ్‌సుందర్‌రావు, కోశాధికారి వెంకటేశ్వర్‌రావు, పాలకుర్తి విజయలక్ష్మి, దేవులపల్లి వాణి, ఈటూరి కొండల్‌రావు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ట్రైసిటీలోని 300 మంది బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్‌శాస్త్రి మాట్లాడుతూ వ్యవహారికంగా రాష్ట్రానికి హైదరాబాద్ రాజధాని అయినప్పటికీ విద్యారణ్యుడు పుట్టిన గడ్డ, భాగవతం ఆంధ్రీకరించిన పోతన ఈ గడ్డపై పుట్టడం, ఎందరో మహాత్ములు తపస్సు చేసి ఈ నేలకు ఎంతో ప్రాధాన్యం తెచ్చిపెట్టారన్నారు. వరంగల్ పేరు విన్నా, ఈ ప్రాంతంలో అడుగుపెట్టినా ఒళ్లు పులకరించిపోతుందన్నారు. ఇక్కడి కాకతీయ తోరణాలు, కట్టడాలు, ఆలయాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని కొనియాడారు.

**నరజన్మ చాలా ఉత్కృష్టమైంది**

బ్రాహ్మణుల గురించి మాట్లాడుతూ వేదంలో ఒక మంత్రాన్ని ఉటంకిస్తూ ఈ సృష్టిలో సర్వ ప్రాణుల్లో నరజన్మ చాలా ఉత్కృష్టమైనదని సంతోష్‌కుమార్‌శాస్త్రి అన్నారు. బ్రాహ్మణుడు తన అనుష్టానం తాను నిరంతరం కొనసాగిస్తూ ఎవరి వద్ద దేహీ అని చేయి చాచాల్సిన అవసరం లేదన్నారు. నిత్యం సంధ్యావందనం, సహస్ర గాయత్రి చేసిన బ్రాహ్మణుడికి తాను కోరుకున్నది తన ముందు వచ్చి అభీష్ట సిద్ధి కలుగుతుందన్నారు. బ్రాహ్మణ కుటుంబాల్లో ఆచార వ్యవహారాలు తగ్గి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు మన ఆచార వ్యవహారాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ శ్రీ లలిత గాయత్రి బ్రాహ్మణ సేవా సహకార సంఘం దశమ వార్షికోత్సవం సందర్భంగా పేద బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం అభినందనీయమన్నారు. తర్వాత 'లలితా భావ సమ్మిళి' శ్రీలలితా గాయత్రి బ్రాహ్మణ సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో దశమ వార్షికోత్సవ సంచిక 2003-23 సావనీర్‌ను సంతోష్‌కుమార్‌శాస్త్రి ఆవిష్కరించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఈ సందర్భంగా ఆశీర్వదించారు. ఈటూరి కొండల్‌రావు, పాలకుర్తి మధుసూదన్‌రావు, ముచ్చర్ల నాగేశ్వర్‌రావు, జీవీఎస్ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# అనాథ పిల్లల సంతోషం మన బాధ్యత

కాజీపేట, నవంబర్ 5 : అనాథ పిల్లల కోరికలు తీర్చి, వారిని సంతోషపరచడం మనందరి బాధ్యతని ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ అన్నారు. అమెరికాలోని అభిషేక్- శ్రావ్యల కుమారుడు అవ్యాన్ మొదటి జన్మదినం పురస్కరించుకుని ఆదివారం సులక్ష సేవా సమితి ఆధ్వర్యంలో వడ్డేపల్లి ఒయాసిస్ అనాథ ఆశ్రమం పిల్లలకు ప్లాట్‌ఫాం-65 రెస్టారెంట్‌లో విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంపశయ్య నవీన్ పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. రెస్టారెంట్‌లో బొమ్మ రైలులో పట్టాల మీదుగా వచ్చిన ఆహారాన్ని చూ, పిల్లలు చాలా సంతోషించారని, అనాథ పిల్లల ముఖాల్లో చిరునవ్వు వెలకట్టలేనిదన్నారు.